విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 28 అక్టోబర్ 2024 8 పేజీలు

600 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

జిల్లా సరిహద్దులు దాటించేందుకు సిద్ధం చేసిన రేషన్ బియ్యం లారీని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ దాడిచేసి పట్టుకున్నారు. యర్రగొండపాలెం మండలం సాయిబాబానగర్‌లోని ఓ తోటలోని మలబార్ షెడ్డులో బియ్యాన్ని నిల్వచేసి అక్కడ గోతాలు మార్చి నల్లబజారుకు తరలిస్తున్నారు. శనివారం లారీలో లోడ్ చేస్తుండగా సమాచారం తెలుసుకున్న ఆయన అర్ధరాత్రి అక్కడికి వెళ్లారు.

-విశాలాంధ్ర, యర్రగొండపాలెం : 3లో

వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలి

సొరంగా మార్గాన్ని పరిశీలించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల :

పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు, పూర్తిచేయాలని, ఉదయగిరి సీపీఐ నాయకులు డాక్టర్ శ్యాం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రకాశం, నెల్లూరు కడప జిల్లాల, సీపీఐ నాయకులు, వెలుగొండ ప్రాజెక్టు సందర్శించారు. సందర్భంగా అక్కడ జరుగుతున్న, ప్రాజెక్టు పనులు ఎంతవరకు పూర్తయ్యాయని, అక్కడ ఇంజనీరింగ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పూర్తి అయితే, మూడు జిల్లాలకు రైతులకు తాగునీరు సాగునీరు అదుతాయని, ఈ ప్రాంత పొలాలు కు ఎంతో మేలు జరుగుతుందని, కనుక నూతనంగా వచ్చిన ప్రభుత్వం,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. తీయలేరు కాలువలు పరమతులు చేయించాలని తెలియజేశారు. ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి 28 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ నేటికీ పూర్తి

- మిగతా 2 లో

పటాకుల వెనుక దాగిన ప్రమాదం

విశాలాంధ్ర-పీసీపల్లి :

- బాణసంచాలో అణువణువుణ విషపూరితమే
- పొగతో శ్వాసకోస సంబంధిత సమస్య
- కాల్చకపోవడమే ఉత్తమం : వైద్యుల హెచ్చరిక

చిన్నా... పెద్ద అనే తేడా లేకుండా ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి ఈ పండుగ పర్వదినం పురస్కరించుకొని చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా విషపూరిత బాణాసంచా కాల్చడంతో దాన్నుండి వెలువడే కాలుష్యం శ్వాసకోస బాధితులకు మరింత ప్రమాదమని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇది అనారోగ్యంతో ఉన్న బాధితులకు మరింత ప్రమాదకరమని దాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఆనందాన్ని పంచుకునే పండుగ వేళ ప్రమాదకరంగా మారుతున్న పటాకులు కాల్చకూడదనే ప్రచారంతో చాలామంది స్వచ్ఛందంగా నిషేధిస్తున్నారు. ఆనందాలు పంచుకునే వేల పటాకులు ఒకింత ప్రమాదకరంగా మారుతున్నాయి. మోతాదుకు మించి బాణాసంచా కాల్చడం వల్ల వెదజల్లుతున్న కాలుష్యం అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు మరింత ప్రమాదం అవుతుందనే వైద్యుల అభిప్రాయంతో బాణాసంచాను నిషేధించాలని వైద్యరంగ నిపుణులు అంటున్నారు. ఈ మేరకు ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ ఏడాది పటాకులు కాల్చడాన్ని తక్కువ సమయం కేటాయిస్తూ, మరికొన్నిచోట్ల నిషేధిస్తూ నిర్ణయాలు తీసుకున్నాయి. బాణసంచా కాల్చడం వల్ల కరోనా బారిన పడినవారికి ప్రమాదకరం ఉండడంతో ఈ ఏడాది పటాకులు వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడనుంది. 80శాతం మంది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కరోనా బారిన పడ్డవారే ఉన్నారు. దీంతో ఈ ఏడాది చాలా ఇళ్ళముందు పటాకుల మోత తగ్గిపోయే అవకాశాలున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ వంటి రాష్ట్రాలలో న్యాయస్థానాలు జోక్యంతో పటాకుల మోతతోపాటు కాలుష్యం భారీగా తగ్గింది. పటాకుల వల్ల శబ్ద కాలుష్యం కాకుండా వాయు కాలుష్యం కూడా వెదజల్లుతుంది. వైరస్ బారిన పడటం శ్వాస సంబంధిత సమస్య ఉత్పన్నం కావడం ప్రతి ఏటా జరుగుతోంది. ప్రధానంగా 50 సంవత్సరాలు పైబడిన వారందరిలో శ్వాసకోస సంబంధిత సమస్యలు ఉండడంతో ఇబ్బంది పడుతున్నారు.

బాణాసంచాలోని రసాయనాలు :

బాణాసంచా కాల్చడం అంటే చిన్న పెద్ద అందరూ ఆనందంగా పండగ చేసుకుంటారు. వాటిలో ప్రమాదకర రసాయనాలు, లోహాలు ఉన్నాయి. బాణాసంచాలో బొగ్గు, పొటాసియం నైట్రేట్స్ సల్ఫర్ ఉంటుంది. వీటితోపాటు విషపూరితమైన క్యాన్సర్ కారక సల్ఫర్, బొగ్గు సమ్మేళనం కారణంగా ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అల్యూమినియం చర్మానికి తాగితే దుద్దర్లు, నొప్పి కల్పిస్తాయి. ఇవి శరీరంలో పేరుకుపోయే అవకాశం ఉంటుంది. స్ట్రోనియం క్లోరైడ్ విషపూరితమైన పదార్థం. లిథియం మండినప్పుడు విషపూరిత వాయువులు బయటికి వెలువడతాయి. బేరియం విషపూరితమైనది దీని పగలు శ్వాసనాళానికి ఇబ్బందిని కలిగిస్తాయి. రేడియో ధార్మికతను కలిగి ఉండే అవకాశం ఉంటుంది. కాపర్, పాలిక్లోరినేటెడ్, డయాక్సైన్, డైబెంబో, ప్యూరాన్స్ శరీరంలోకి చేరుకుంటాయి. వాటితో క్యాన్సర్ వంటివి వ్యాధులు రావడానికి మరింత అవకాశం ఉంటుంది. ఇక నైట్రేట్ క్లోరెట్లు కారణంగా పిల్లలకు తల్లి కడుపులో ఉన్న శిశువుల వికాసానికి ప్రమాదకరమని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ విషపూరితమైన పదార్థాలు చాలాకాలం వాతావరణంలోనే కలిసి ఉంటాయి. వీటివల్ల మొక్కలు, జంతువులకు కూడా హాని కలుగుతుంది. కాలేయం మూత్రపిండాలు కేంద్రనాడీ వ్యవస్థ దెబ్బతింటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

సభ్యత్వంతో కార్యకర్తల సంక్షేమం

టీడీపీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లేనని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. బాపట్ల జిల్లా దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి సభ్యత్వంతో ప్రమాద బీమా వర్తింప చేస్తున్నట్లు తెలిపారు.

-విశాలాంధ్ర, చీరాల రూరల్

5లో

పూర్వ విద్యార్థుల కలయిక అమోఘం

మానవ జీవితంలో పూర్వ విద్యార్థుల కలయిక అమోఘం, అద్భుతం అని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా తర్లుపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వజ్రోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు.

-విశాలాంధ్ర, తర్లుపాడు :

4లో

పల్లా శ్రీనివాసురావును కలిసిన మాధవ ప్రసాద్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావును విజయవాడలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పల్లా శ్రీనివాసరావును మాధవప్రసాద్ శేషవస్త్రంతో సన్మానించి నారాయణస్వామి ఫోటోను, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్తీకమాసంలో జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనను, మిట్టపాలెం నారాయణ స్వామిని దర్శించుకోవాలని కోరగా ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు తప్పకుండా దర్శించుకుంటానని చెప్పినట్లు మాధవప్రసాద్ తెలిపారు. అదే విధంగా తన పేరును నామినేటెడ్ పదవుల్లో పరిశీలించాలని కోరినట్లు చెప్పగా తప్పుగా పరిశీలిస్తానని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చావా నారాయణరావు, పాములపాటి నరేంద్ర ప్రసాద్ ఉన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని నాగులుప్పలపాడు గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం తెలుగు దేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు గుదూరు ఝాన్సీ ప్రారంభించారు. ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ సూచనలతో మండల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు ఝాన్సీ తెలిపారు. సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు భరోసా ఉంటుందన్నారు. గ్రామాల్లో నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు లేకుండా గ్రామసభలేంటి..?

- ప్రభుత్వ కార్యక్రమాన్ని అభాసు పాలు చేస్తున్న అధికారులు
- నామమాత్రంగా కార్యక్రమాల నిర్వాహణ, అంతా షో అంటూ విమర్శలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.వైసిపి పాలనలో భూ ఆక్రమణలు, రికార్డుల ట్యాంపరింగ్, వెబ్‌ల్యాండ్‌లో భూ యజమానుల పేర్లు మారినట్లు టిడిపి కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వీటితో పాటు 22(ఎ) నిషేధిత భూములు, ఇనాం భూములు, మాన్యాలు, అసైన్‌మెంట్ భూముల క్రమబద్ధీకరణలో అనర్హులకు పెద్దపీట వేసినట్లు కొన్ని గ్రామాలలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో గ్రామ సభలు పెట్టడం ద్వారా మాత్రమే అక్రమార్కులకు చెక్ పెట్టవచ్చని ప్రభుత్వం భావించి, గ్రామాలలో రెవిన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుంటే ఆ సభలకు ఆ శాఖ అధికారులు గైహాజర్ కావడంపై ప్రజల్లో అధికారులపై వ్యతిరేకత నెలకొంది. గ్రామాలలో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు చెబుతూ ఉంటారు. అధికారులు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తారు కానీ ఆ గ్రామ సభలకు వారు రారు. పుల్లల చెరువు మండలం నిర్వహించిన గ్రామసభకు తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ అధికారులు డుమ్మ కొట్టారు. గ్రామాలలో రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించాలని సమాచారం ఇస్తారు కానీ నిర్వహించిన గ్రామ సభలకు మాత్రం రెవెన్యూ సిబ్బంది చాలా దూరంలోనే ఉన్నారు.పుల్లల చెరువు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పుల్లల చెరువు మండల కేంద్రములో తహశిల్దార్ ఆఫీస్ నీ తహశిల్దార్ చుట్టం చూపుగా చూసి వెళ్తున్నాడని ఆరోపణలు ప్రజల నుండి గట్టిగానే వినపడుతున్నాయి.తన అత్తగారింటికి వచ్చి వెళు తున్నట్లు వెళుతున్నాడని, పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు నెలల నుండి వారానికి రెండు రోజులే వచ్చీ వెళ్తున్నాడనీ ఆరోపణలు లేకపోలేదు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలకు సైతం లెక్కచేయకుండా డుమ్మా కొడుతున్నాడు.

కొరవడిన పర్యవేక్షణ

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని, దురుసుగా ప్రవర్తిస్తున్న కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పూర్వవిద్యార్థుల సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుంటక సుబ్బారెడ్డి, అన్నా రాము తెలిపారు. ఆదివారం రాత్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బ్యాచ్ తరుపున ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలను కొన సాగిస్తున్నామని చెప్పారు. బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, పాఠశాలకు పుస్తకాల వితరణ, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భముగా అన్నదానం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో వీటికి అధనంగా మరికొన్ని సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కోశాధికారి తన్నీరు వెంకటరమణ, శ్రీనివాస మల్లిఖార్జున్, విశ్వం, అక్కల నారాయణ, దాసరి వెంకటేశ్వర్లు, ఎంఆర్‌కె బాష, నాగరాజు, రహంతుల్లా, సర్పంచ్ రమణారెడ్డి, ప్రకాష్, నరసింహారావు, కాళంగి శ్రీనివాసులు, వెంకటరావు, డాక్టర్ బాష, తదితరులు పాల్గొన్నారు.

కాపాడాల్సిన అన్నే కాటేసాడు

చికిత్స పొందుతున్న బాలిక

విశాలాంధ్ర-తాళ్లూరు : చెల్లెలికి నీడగా, అండగా నిలవాల్సిన అన్న స్వంత తోబుట్టువును వశ పరుచుకున్న ఘటన మానవ సంబంధాలు నానాటికి దిగజారి పోతున్న వైనం బహిర్గతం చేస్తున్నాయి. పోలీసుల కథనం ప్రకారం తూర్పుగంగవరంలో ఓ మైనర్ బాలిక ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. ఆబాలిక తన తోటి విద్యార్థులు దుర్గా ప్రసాద్, సన్నీలతో చనువుగా స్నేహం చేస్తున్నది. అందులో సన్నీతో చాటింగ్ చేస్తూ శారీరకంగా దగ్గర అయినది. ఈ పరిస్థితి గమనించిన స్వంత సోదరుడు చెల్లిని బ్లాక్ మెయిల్ చేసి లోబరుచుకున్నాడు. కొంత కాలం తర్వాత గర్భవతి అయి అబార్షన్ కావటంతో దర్శి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలియటంతో ఎస్సై మల్లిఖార్జున రావు కేసు నమోదు చేసారు. దర్శి డీఎస్పీ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జెల్లి భాగ్యశ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎన్నికల హామీలను నెరవేర్చాలని సీపీఐ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జెల్లి భాగ్యశ్రీధర్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మామిడిబత్తుల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భాగ్యశ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అమలు కానీ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినప్పటికీ అమలుకు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు,అదేవిధంగా నిరుద్యోగ భృతి రూ.3000 అటకెక్కించారన్నారు. గతంలో కంటే నిత్యవసర వస్తువుల ధరలు 300 శాతం పెరిగిన ధరలు తగ్గించడం మర్చిపోయారు,కరెంట్ చార్జీలు విషయం వస్తే మా ప్రభుత్వం పెంచమని చాటు మాటుగా యూనిట్లు వందశాతం పెంచి తమాషా చూస్తున్నారన్నారు.వాలంటీర్లకు రూ.5000 కాదు పదివేల గౌరవ వేతనం అని వాళ్ళు అడక్కుండానే చంద్రబాబు హామీ ఇచ్చి వారి ఊసే ఎత్తటం మానేశారన్నారు.ఇటువంటి ఎన్డీఏ పాలనకు వ్యతిరేకంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉండి ఇచ్చిన వాగ్దానాలు అమలుపరిచే వరకు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సీపీఐ కార్యదర్శి బక్క వెంకట్ రామకృష్ణారెడ్డి, కనకారెడ్డి,అసోది కృష్ణారెడ్డి,కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కాకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల పాలక వర్గాలకు ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థం అవుతుందని ఘాటుగా విమర్శించారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రాంతం నుండి పశ్చిమ ప్రాంతం పాలకుల నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురవుతూ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నయం లేని ఈ ప్రాంతానికి కృష్ణా జలాలే పరిష్కార మార్గమని నాడు సిపిఐ రూపొందించిన మార్గమే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం అని అన్నారు. ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి కడప జిల్లాలోని దాదాపు 32 మండలాలకు సాగునీరు అందుతుందని, తద్వారా మూడు లక్షల ముప్పై రెండువేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి తాగునీరు అందు తుందని తెలియజేశారు. నిర్మాణ పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని అన్నారు. కావున ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి ప్రాజెక్టు పూర్తి చేయాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం, సిపిఐ పార్టీ ఎన్నో విధాల పోరాటాలు చేసిందని తెలియజేశారు. మండల సిపిఐ పార్టీ నాయకులు తిరుమలయ్య, డెమోక్రసీ గుండా రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మరియు సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేద్దాం ప్రాణదాతలవుదాం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నేడు అనగా సోమవారం ఉదయం 9 గంటలకు యర్రగొండపాలెం పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎస్సై పి చౌదయ్య తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని పిలుపునిచ్చారు. మండలంలోని యువత, రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

బాణసంచా విక్రయాలకు పోలీసుశాఖ అనుమతి తప్పనిసరి

దీపావళి పండుగ నేపథ్యంలో మండలంలో బాణసంచా దుకాణాల నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని యర్రగొండపాలెం ఎస్సై పి.చౌదయ్య స్పష్టం చేశారు. బాణసంచా తయారీదారులు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే దుకాణాలు ఏర్పాటుచేసుకుని విక్రయించాలని తెలిపారు. ప్రతి దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధకాలు, రెండు బక్కెట్లు పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవంలో భాగంగా ఆదివారం కంభం పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని మార్కాపురం డీఎస్పీ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డీఎస్పీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక విలేకరులు, పోలీసులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.రక్త దానం చేయడం వల్ల ఓ ప్రాణం కాపాడిన వారవుతారని, రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ డాక్టర్ శివ నాయక్, కంభం సిఐ మల్లికార్జున్ రావు, కంభం ఎస్సై నరసింహారావు, బేస్తవారిపేట ఎస్సై రవీంద్రరెడ్డి అర్ధవీడు ఎస్సై సుదర్శన్, పోలీసు సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కొర్రపాటి హనుమంతరావు మృతి

విశాలాంధ్ర-తాళ్లూరు : కొర్రపాటి వారి పాలెం మాజీ ఉప సర్పంచి, వైసీపీ సీనియర్ నాయకుడు కొర్రపాటి హనుమంతరావు (59) ఆదివారం గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన యధావిధిగా ఉదయం ఆయన పనులు చేసుకుంటూ ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. ఆయనకు భార్య, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు శరత్ డీఎంసీ డైరెక్టగా పనిచేయగా, విష్ణు వైసీపీ కెవీ పాలెం జెసిఎస్ కన్వీనర్గా ఉన్నారు. ఆయన మృతి పట్ల వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

600 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

లారీని వెంబడించి పట్టుకున్న మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకటత్రివినాగ్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : జిల్లా సరిహద్దులు దాటించేందుకు సిద్ధం చేసిన రేషన్ బియ్యం లారీని సబ్కలెక్టర్ వెంకట త్రివినాగ్ దాడిచేసి పట్టుకున్నారు. యర్రగొండపాలెం మండలం సాయిబాబానగర్లోని ఓ తోటలోని మలబార్ షెడ్డులో బియ్యాన్ని నిల్వచేసి అక్కడ గోతాలు మార్చి నల్లబజారుకు తరలిస్తున్నారు. శనివారం లారీలో లోడ్ చేస్తుండగా సమాచారం తెలుసుకున్న ఆయన అర్ధరాత్రి అక్కడికి వెళ్లారు. అప్పటికే లారీ డ్రైవర్, కూలీలు పరారయ్యారు. లారీని స్వాధీనం చేసుకున్న అధికారులు అందులోని 600 బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. రోడ్డు పక్కన లారీ ఇరుక్కుపోవడంతో జేసీబీ, క్రేన్ సాయంతో బయటకు తీసి తరలించారు. ప్యాకింగ్ మిషన్లు, పీడీఎస్ రైస్ గోతాలు, స్టిక్కర్లు, స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి బియ్యం వచ్చినట్టుగా గోతాల స్టిక్కర్ ఆధారంగా తెలుస్తోందని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ బియ్యాన్ని తమిళనాడు సివిల్ సప్లై పేరుతో ఉన్న గోతాల్లో నింపి లోడ్ చేశారు. తమిళనాడుకు తరలిస్తున్నట్లు వివరించారు. బియ్యాన్ని త్రిపురాంతకంలోని ప్రభుత్వ గోదాముకు ఈ బియ్యాన్ని తరలించారు. సబ్కలెక్టర్ వెంట తహసీల్దార్ బాలకిషోర్, ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాధాకృష్ణ, ఎస్సై చౌదయ్య, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు. కాగా, రెండ్రోజుల క్రితం యర్రగొండ పాలెం మండలం అమానిగుడిపాడు నుంచి తరలిస్తున్న 600 బస్తాల రేషన్ బియ్యాన్ని కంభంలో సబ్కలెక్టర్ పట్టుకున్నారు.

టీడీపీ బలోపేతానికి విస్తృతస్థాయి సమావేశాలు

పోకూరి రవీంద్రబాబు

విశాలాంధ్ర-జరుగుమల్లి : టీడీపీ బలోపేతానికి విస్తృతస్థాయి మండల సమావేశాలు ఐటిసి ఎదురుగా ఉన్న దామచర్ల సత్య ఆఫీస్ నందు సోమవారం సాయంత్రం 3 గంటలకు జరుగుతాయని జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు ప్రత్యేక సమావేశంలో పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ కొండెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య హాజరు అవుతున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

టీడీపీ సభ్యత్వంతో ప్రయోజనాలు

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో పలు ప్రయోజనాలు కలుగుతాయనీ రాష్ట్ర విపన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబుల పిలుపుతో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. మండల తెలుగు రైతు అధ్యక్షులు అధ్యక్షులు మన్నం రమణయ్య మాట్లాడుట కుటుంబంలో ప్రతి ఒక్కరూ విధిగా సభ్యత్వం చేపించు కోవాలని పిలుపునిచ్చినారు. సీనియర్ నాయకులు పచ్చవ పేరయ్య, గోళ్ళ భాస్కరరావు, ఏలూరు మహేష్ బాబు, సుంచు రమణయ్య,ఉడతా కిషోర్, ఏలూరు మాల్యాద్రి, రాయవరపు నరసింహులు, సుంచు నరసిం హులు, గోళ్ళ వీర బ్రహ్మయ్య, సుంచు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంత్యక్రియాల్లో పాల్గొన్న తాటిపర్తి చంద్రశేఖర్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకుల భౌతికకాయాన్ని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జరిగిన అంత్యక్రియాల్లో పాల్గొని మసీదులో జరిగిన జనాజా నమాజును చదివి ముస్లింలతో కలిసి ఆయువకుల భౌతిక కాయలను భుజం భుజం కలిపి పాడెను ఖబరస్థాన్ వరకు మోసారు. చనిపోయిన యువకుల దగ్గర పార్టీలను చూడకుండ, ఈ నియోజకవర్గ శాసనసభ్యులుగా పరామర్శించడం తనబాధ్యతగా ప్రమాదం జరిగిన రాత్రినుంచి ఆసుపత్రి వద్దకు రావడం, ఆ తరువాత భౌతికాయాలను సందర్శించడం అంత్యక్రియాల్లో పాల్గొని మానవత్వం చాటడంపై పట్టణంలో చర్చకు దారితీసింది. చనిపోయిన యువకుల దగ్గర పార్టీలెంది, ఓట్లెంది, మానవత్వం చాటి పరామర్శలు తప్ప శిలేసుకుని ఎవరుండరిక్కడ అందరికి ఆరడుగుల జాగే కాస్తా ఎనక ముందు అంతే నంటూ పలువురు ముస్లీం పెద్దలు నిట్టూర్చారు. ఎమ్మెల్యే తో పాటు ముస్లీనాయకులు షేక్ జిలాని, సయ్యద్ జబీల్, తదితరులు ఉన్నారు.

కార్యకర్తల భద్రతకే టీడీపీ సభ్యత్వం

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల భద్రత కోసమే టిడిపి సభ్యత్వం నమోదు చేస్తున్నామని మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి ప్రముఖ న్యాయవాది ఎర్రజాల బాల నారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని మరపగుంట్ల గ్రామంలో టిడిపి పార్టీ కార్యకర్తల సభ్యత్వ నమోదు చేశారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను భరోసా ఇచ్చేందుకు వారి కుటుంబానికి అండగా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు సభ్యత్వ నమోదు జరుగుతుందని కార్యకర్తలు అందరూ ఈ యొక్క టిడిపి సభ్యత్వ నమోదు బాధ్యతగా క్రమశిక్షణతో చేయించు కోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లంకా దినకర్ ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన లంకా దినకర్ అభినందన కార్యక్రమము ఒంగోలు పట్టణము ఏ వన్ కన్వెన్షన్ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

రాయల్ ఫ్యామిలీ రెస్టారెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : రుచికరమైన ఆహారమును అందిస్తూ భోజన ప్రియుల మన్ననలు పొంది వ్యాపారభివృద్ధిని పెంచుకోవాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ బైపాస్ రోడ్డు దీవి మనోహర్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రాయల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తన తెలివి తేటలను ఉపయోగించి స్వశక్తి తో ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ టి. కిషోర్ బాబు, మెంట నరసింహారావు , పందిటి హరీష్, సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు , కోటి రెడ్డి , దేవరపు మాల్యాద్రి, పేరం రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో కృష్ణ కిషోర్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని గోపాలునిపల్లె గ్రామంలో పందరబోయిన కామరాజు కుమారుడు రాధాకృష్ణ, కృష్ణవేణిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com సోమవారం 28 । అక్టోబర్ । 2024

వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వరప్రసాయిని అయిన పోలీసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు 2000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.పి.రామారావు గుజ్జుల బాలిరెడ్డి అన్నారు. ఆదివారం హనుమంతునిపాడు మండల పరిధిలోని ఉన్న ముప్పలపాడు శాఖ సమావేశం రాచూటి రామయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996లో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన వెలుగొండ ప్రాజెక్టును 80 శాతం పూర్తి అయినదని మిగిలిన 20 శాతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజల దహార్తిని తీర్చాలని అన్నారు. అలానే సోమవారం వెలుగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని నికరజలాలు కేటాయించాలని ప్రాజెక్టు పరిధిలోని మండలాల తాహసీల్దారులకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు బ్రహ్మయ్య, సిద్దయ్య, ధనలక్ష్మి, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

నీటితో కలుషితమైన బావిలో పూడికతీత

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల బింగినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దన్నపాలెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు బావిలో కలుషితమైన నీటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా త్రాగునీటి బావి పూర్తిగా కలుషితమైన నీటితో నిండిపోయి నిరుపయోగంగా పడి ఉన్న నేపథ్యంలో బింగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సౌజన్యంతో త్రాగునీటి బావిలోని కలుషిత నీటిని మొత్తాన్ని మోటార్ సహాయంతో బయటకు పంపించిన పిదప బ్లీచింగ్ పౌడరుతో బావిని శుభ్రపరిచడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే తాటిపర్తి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండలం కాకతీయ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన షేక్ సలీమ్ బాషా కుమార్తె వివాహమహోత్సవంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో సింగరాయకొండ మండలం సుందర్ నగర్ కు చెందిన తాటిపర్తి చంద్రశేఖర్ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన నేపథ్యంలో సలీం భాష ఆహ్వానం మేరకు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం వైసీపీ మండల ముఖ్య నాయకులను కలిసి విషయాలు అడిగి తెలుకున్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక అమోఘం

ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-తర్లుపాడు : మానవ జీవితంలో పూర్వ విద్యార్థుల కలయిక అమోఘం, అద్భుతం అని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 విద్యా వసంతాల వజ్రోత్సవ వేడుకల కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్తోజు సుధాకర్ మరియు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు పాల్గొన్నారు. వారు సంయుక్తంగా మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి ఉపాధ్యాయ బృందానికి ఎంతో ఓర్పు నేర్పు ఉండాలన్నారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారుచేసిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు మా ఇద్దరి కలయికతో అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతుకృషి చేస్తామని హామీ ఇచ్చారు. తర్లుపాడుకు జూనియర్ కాలేజీకి పర్మిషన్. మార్కాపురం నుండి తాడి వారి పల్లి ఎక్స్ రోడ్డు వరకు సుమారు 50 కోట్లతో డబుల్ రోడ్డు ను ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచిపోయే పనులకు శ్రీకారం చుడతామన్నారు.తర్లుపాడు రైల్వే స్టేషన్ లో ప్రతి రైలు ఆగేందుకు ప్రయత్నిస్తామన్నారు. మీ అందరి ఆశీర్వాదాలు మాపై ఉన్నంతకాలం మంచి పనులు చేయడానికి ముందంజలో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీలో ప్రొఫెసర్గా పని చేస్తున్న ప్రాస మణి గారు చమత్కారమైన పదాలతో కార్యక్రమాన్ని కనుల విందుగా కొనసాగించారు. అనంతరం మాగుంటను, ఎమ్మెల్యే కందులను, పాఠశాల స్థల దాతలను, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించిన దాతల అందరిని ఘనంగా పాఠశాల బృందం సన్మానించింది.

ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:00 వరకు విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో కూటమి అభ్యర్థులు మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాసిన, బిజెపి నాయకుడు పివి కృష్ణారావు, జడ్పిటిసి వెన్న ఇందిరా, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లె పోగు వరాలు మరియు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తల తోపాటు సుమారు 5000 మంది అపూర్వ విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొని వజ్రోత్సవ వేడుకలను దిగ్విజయం చేశారు.

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : నీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.ఆదివారం కనిగిరి పట్టణంలోని 3వ వార్డు శంకవరంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ప్రజలు నీటి సమస్య ఏర్పడి చాలా ఇబ్బంది పడుతున్నారని గుర్తించి ఇంటింటికి పైపు లైన్స్ ద్వారా శాశ్వత నీటి పరిష్కారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, మీరావలి వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు కొండంత ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్

ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : ఆపదసమయాల్లో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం అమరావతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న ఆరుగురు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆరుగురు లబ్ధిదారులకు రూ 5,95,886/- విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు కనిగిరి నియోజకవర్గంలో వైద్యం కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు అనే ఆశయంతో పనిచేస్తానని ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ప్రైవేట్ వైద్యశాలల్లో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులందరిని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు.

నా ఎదుగుదలకు ఒంగోలు 'దిక్సూచి'

- ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంక దినకర్
- ఘనంగా ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-ఒంగోలు : నా ఎదుగుదల వెనుక ఒంగోలు దిక్సూచిలా పనిచేస్తుందని ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. ఒంగోలులోని ఏ వన్ కన్వెన్షన్ హాలు నందు ఆదివారం లంక ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఏపీ 20 సూత్రాల అమలు చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లా ఎలా పాలకుల నిర్లక్ష్యానికి గురైందో, జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఎటువంటి చర్యలు చేపట్టాలో, వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం చేర్చాల్సిన ఆవశ్యకతల గురించి పాలు తయారు చేసిన విజన్ ప్రకాశం డాక్యుమెంటరీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాకముందే రాష్ట్ర బిజెపి నాయకుల సహకారంతో కేంద్రంలోని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఎదుట 2024 ఆగస్టు 27న ఉంచడం జరిగింది అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగిన బడ్జెట్ సమావేశంలో కేంద్రం ప్రకాశంను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడంతో తన తొలి విజయం ప్రారంభమైందని ఆనందం వ్యక్తం చేశారు. దీని కారణంగా జిల్లాలోని కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ తో పాటుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో రైల్వే లైన్ల అనుసంధానం పనులకు శ్రీకారం చుట్టినట్టు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, క్విజ్ విద్యాసంస్థల అధినేత నిర్మాణి సూర్య కళ్యాణ చక్రవర్తి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీమన్నారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి బాపట్ల జిల్లా బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారెడ్డి, బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వీనర్ యోగయ్య యాదవ్, రవి ప్రియ మాల్ అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఇంకా ప్రముఖ న్యాయవాది నాగిశెట్టి మోహన్ దాస్, ఆడిటర్ కే రాజేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త సిద్దా హనుమంతరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మి నరసింగరావు, బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజనమ్మ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు,టిడిపి నాయకులు కొఠారి నాగేశ్వరరావు, అనంతమ్మ, కపిల్ బాషా, శ్రీ హర్షిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ లంక దినకర్ ను ఆత్మీయంగా, ఘనంగా సత్కరించారు.

సభ్యత్వంతో కార్యకర్తల సంక్షేమం

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర – చీరాల రూరల్ : తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. పండుగ వాతావరణంలో మండలంలోని దేవాంగ పురి గ్రామ పంచాయితీ పరిధిలో సభ్యత్వ నమో దు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెదేపా సభ్యత్వం తీసుకోవడం వలన ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయల వరకు అందుతుంద న్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ప్రాంతంలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించి నియోజక వర్గాన్ని ఒకటవ స్థానంలో నిలుపుదామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందడం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని పేరాల వాస్తవ్యులు చెంచు ప్రసాద్‌కి రూ.1,06,609,పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన అల్లాడి శివకుమారికి రూ.1,88,478,రావూరిపేట గ్రామానికి చెందిన మీనా కుమారికి రూ.1,48,636,పుల్లరిపాలెం గ్రామానికి చెందిన రామచంద్రరావుకి రూ.62,572,సాల్మన్ సెంటర్ పంచాయతీకి చెందిన జయకృష్ణకి రూ.1,06,609ల చెక్కులను ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని తెలిపారు.

మెరుగైన వైద్యం కోసం వివిధ ప్రైవేట్ వైద్యశాలలలో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారణ అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు సిద్ది బుచ్చేశ్వర రావు,పృథ్వి లలిత మోహన్,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా

బొమ్మిడి రామకృష్ణ

విశాలాంధ్ర – నిజాంపట్నం : టీడీపీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా లభిస్తుందని నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు.ఆదివారం నిజాంపట్నం మండల టీడీపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి టీడీపీ కార్యకర్తలకు సభ్యత్వం నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలన్నారు.పార్టీ కార్యకర్తల సంక్షేమానికి వారి అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు.సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తకు,వారి కుటుంబానికి భరోసా లభిస్తుందని తెలిపారు.శాశ్వత సభ్యత్వ నమోదుకు రూ.లక్ష, సాధారణ సభ్యత్వానికి రూ.100 రుసుము చెల్లించాలన్నారు.గతంలో ప్రమాద బీమా రూ.2 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచారని చెప్పారు.ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చు కింద తక్షణ సహాయం రూ.10 వేలు అందిస్తారన్నారు.ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : మహిళా ఉద్యోగులు పని చేసే ప్రతి కార్యాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు సైకం శివ కుమారి రెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు.బాపట్ల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏపీ జేఏసి అమరావతి జిల్లా చైర్మన్ సిహెచ్.సురేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీ జేఏసి అమరావతి మహిళా విభాగం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి పొన్నూరు విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు పనిచేసే చోట కనీస సౌకర్యాలు లేక ఉద్యోగులు అనేక అవస్థలు పడుతూ అనారోగ్యం పాలవుతున్నారని తెలియజేశారు.మహిళా ఉద్యోగుల సమస్యలను ఏపీ జేఏసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.మహిళలు పని చేసే చోట ప్రతీ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల సమస్యలను తెలుపుకునేందుకు జిల్లాలోని ప్రతి కార్యాలయంలో షీ బాక్సులను ఏర్పాటు చేయాలని పని వేళలు పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు. సమావేశం అనంతరం రేపల్లె,బాపట్ల,చీరాల డివిజన్ రెవిన్యూ డివిజన్ కమిటీల ఎంపిక నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పి.రజనీ,మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ హజార బేగం,మహిళా విభాగం జిల్లా సహాయ కార్యదర్శి కె.రంజిత,మహిళా విభాగం నాయకురాలు టి.ఉమామహేశ్వరీ,ఎ.సౌజన్య,పి.నాగ లక్ష్మీ, కె.ఏసుమ్మ, శకుంతల,ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం ఉండాలి

విశాలాంధ్ర – వేటపాలెం : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని జన విజ్ఞానం వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు అన్నారు.చెకుముకి సంబరాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేశాయిపేట వేటపాలెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 20 ప్రభుత్వ పాఠశాలలు,15 ప్రైవేట్ పాఠశాలలు సంబరాలలో పాల్గొన్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో సైన్స్ నేర్చుకుని వాస్తవిక దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు.జన విజ్ఞానం వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని అనేక మూఢనమ్మకాలకు అవాస్తవిక దృష్టికి దూరంగా ఉండాలన్నారు. వేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు యాజలి భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుటకై గత 306 సంవత్సరాలుగా చెకుముకి అనే పేరుతో సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక పరీక్షా ఫలితాలు అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఎంపిక చేయబడినటువంటి పాఠశాలల్లో టై ఏర్పడినది టైపరీక్ష అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులను వారు అభినందించారు.ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలలు నవంబర్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరుగు రాష్ట్ర స్థాయి సంబరాలకు హాజరవుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి తంగా శ్రీనివాస్ రావు తెలిపారు.కార్యక్రమ నిర్వహణకై సహకరించిన వారిలో డి.హరిబాబు,పి.రంగారావు,బిక్షాలు బాబు, కె.శ్రీనివాసరావు,వీర ప్రసాదు, జి.సూరిబాబు,కుర్రా శ్రీనివాస రావు, హేమంత్ కుమార్, పాలేటి సురేష్,వెలుగొండా రెడ్డి,కుమార్, నూతలపాటి కోటేశ్వర రావు, రమేష్ బాబు కర్ణ శ్రీనివాస్‌లు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర – చీరాల : ప్రతి మూడు నెలలకు ఒకసారి ముప్పై ఏళ్ల పైబడిన వారు గుండెకు సంబంధించిన లిపిడ్ ప్రొఫైల్ టెస్టు చేయించు కోవడం మంచిదని రమేష్ డయాగ్నోస్టిక్స్ అధినేత రమేష్ అన్నారు. ఆదివారం చీరాల ఎంజీసీ కాలనీలో ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి యాభై మందికి షుగర్ పరీక్షలు నిర్వహించి ఈసీజీలు తీసామన్నారు.నందిని ఆధ్వర్యంలో బాడి మాస్ ఇండెక్స్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ల్యాబ్ సిబ్బంది జ్యోతి, సుప్రియ,ఆనంద్,హైమవతి,బ్లెస్సి,నాయక్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె తీర ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందజేస్తున్న సంజీవని ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పేద కుటుంబాలకు అందించటమే తమ లక్ష్యం అని డైరెక్టర్ డాక్టర్ వసంత వీర రాఘవయ్య అన్నారు.ఆదివారం ఉచిత వైద్య శిబిరం విజయవాడకు చెందిన ప్రసిద్ధ హాస్పిటల్ మణిపాల్ వారి నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి వారి సహకారంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ వారి తోడ్పాటుతో రేపల్లె సంజీవని ఎమర్జెన్సీ అండ్ సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ ప్రాంగణంలో గుండె జబ్బులకు సంబంధించి నరముల వ్యాధులకు సంబంధించి ఎముకల వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో దాదాపు 150 మంది రోగులను పరీక్షించి ఈసీజీ 2డి ఎకో,బోన్ డెన్సిటీ లాంటి విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారికి డాక్టర్ శివ కోటేష్ కార్డియో స్పెషలిస్ట్,డాక్టర్ వికాస్ ఆర్థో స్పెషలిస్ట్,డాక్టర్ ఇమ్మానుయేల్ న్యూరో స్పెషలిస్ట్,ప్రశాంత్ 2డి కో టెక్నీషియన్లు వైద్య సలహాలను అందజేసి రోగులకు కావలసిన మందులను సూచించడం జరిగింది.ఈ శిబిరంలో ప్రముఖ మణిపాల్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ల బృందంతో పాటు,టెక్నీషియన్ల బృందం,నర్సులు ఈ క్యాంపులో సేవలందించడం జరిగిందని,అలానే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు అడుసు మల్లి ప్రభాకరరావు,సయ్యద్ కరీముల్లా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

అలల తాగిడికి యువకుడి మృతి

విశాలాంధ్ర – బాపట్ల రూరల్ : సముద్రంలో అలలు తాకిడికి యువకుడు గల్లంతై మృతి చెందిన సంఘటన ఆదివారం బాపట్ల సూ ర్యలంక తీరంలో చోటుచేసుకుంది. గుంటూరు కొత్తపేటకు చెందిన రేషి కళ్యాణ్ (18) తన తండ్రి అనిల్ కుమార్‌తో కలిసి సముద్రంలో మునుగు తుండగా ఒక్కసారిగా అలలు ఎగిసి పడటంతో ఇరువురు లోపలికి వెళ్ళిపోయారు.పోలీసులు గజఈతగాళ్లు అనిల్ కుమార్‌ని రక్షించగా కళ్యాణ్ గల్లంతయ్యాడు. సాయంత్రానికి కళ్యాణ్ మృతదేహం తీరానికి చేరుకుంది.బాపట్ల ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టంకు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

చెకుముకి పోటీల్లో వనజ చంద్ర పాఠశాలకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జిల్లా స్థాయిలో జరిగిన చెకుముకి పోటీలలో మండలానికి చెందిన వనజ చంద్ర పాఠశాల విద్యార్థులు జిల్లాలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని గౌరవాధ్యక్షులు మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభానీ తెలిపారు.వారు త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు సైన్సు పట్ల కూడా పూర్తి అవగాహన ఉండాలన్నారు. జన విజ్ఞాన వేదిక కార్యదర్శి కుంచా వెంకట రామ్మోహన్ రావు,కాటూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

పోరాట నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి

విశాలాంధ్ర - అద్దంకి : సామ్రాజ్య వాదానికి,మతోన్మాదానికి వ్యతిరేకంగా పీడిత వర్గాల కోసం తుది శ్వాస వరకు పోరాడిన నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు.ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది.వామపక్ష నాయకులు అన్నమనేని వెంకటరావు మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం జాతీయ అంతర్జాతీయ రాజకీయాలలో ఆయన పాల్గొన్న తీరు తదితర అంశాల ద్వారానే సీతారాం ఏచూరి జాతీయ కార్యదర్శిగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రఘు చందు,మన్నం త్రిమూర్తులు,చెన్నుపాటి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన

◆వినియోగదారుల రక్షణ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

◆ కొనుగోలు లోపాలపై పరిహారం

◆జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ దాసరి ఇమ్మానియేల్

విశాలాంధ్ర - చీరాల : వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకో వాల్సిన అవసరం ఉందని బాపట్ల జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ దాసరి ఇమ్మానియేల్ తెలిపారు.కొనుగోలులో లోపాలు,మోసాలు జరిగితే అమ్మకం దారుడు పరిహారం ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయ్యన్నారు.అలాంటి చట్టాలపై జిల్లాలోని ప్రజలకు ఎంతమేరకు అవగాహన ఉందన్నారు.పరిహారం కోసం ఎంతవరకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు.హక్కుల కోసం ప్రజలు ఏమి చేస్తున్నారన్నారు.వినియోగదారుల ఫోరం ద్వారా ఏ విధంగా న్యాయం జరుగుతుంది అనే విషయాలను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి వుండాలి అప్పుడే తమ హక్కులను కాపాడుకో గలరన్నారు. ప్రజలు అమ్మకం దారుల వద్ద కొనుగోలు చేసిన వస్తు,సేవల్లో జరిగే లోపాలు,నష్టాలకు తగిన పరిహారం పొందాల్సిన అవసరం హక్కు ప్రజలకు వినియోగదారుల రక్షణ చట్టం కల్పిస్తుందన్నారు. వినియోగదారుల చట్టంపై అవగాహన కోసం జిల్లా కలెక్టరేట్ ఆవర ణలోని వినియోగదారుల సేవా కేంద్రాన్ని సంప్ర దించాలని ఆయన తెలిపారు.ప్రజలు నిత్యం మమేకమైన సైబర్ క్రైమ్,ఆన్‌లైన్ మోసాలు,ఈ కామర్స్‌లో నష్టాలు,తూకంలో తేడాలు,ఆహార పదార్థాల నాణ్యత,కల్తీపై ఇక్కడ అవగాహన కల్పిస్తామని తద్వారా ప్రజలు తమ హక్కులను సాదించు కోవచ్చున్నారు.సెల్ ఫోన్ సిగ్నల్,ఇంటర్ నెట్ లోపాలు,ఆర్టీసి,రైలు ప్రయాణాల్లో లోపాలు వివరించి పరిష్కారం కోసం సూచనలు ఇవ్వడం జరుగు తుందన్నారు. వ్యవసాయం సంబంధిత సేవల్లో అవగాహన, బాధితులకు న్యాయం జరిగేలా కేసులు నమోదు చేసేందుకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు.నకిలీ విత్తనాలు,ఎరువులు వస్తున్నాయి అవి కొనుగోలు చేయరాదన్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు. 1967 సివిల్ సప్లైస్,1930 సైబర్ క్రైమ్ ,1915 జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రం,ఇది 17 భాషల్లో అందుబాటులో ఉందన్నారు.1915 నెంబరులో ఫిర్యాదు చేస్తే వారం నుంచి 15 రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు.దీన్ని బాధితులు తప్పక సద్వినియోగం చేసుకోవాలదన్నారు.ఈ కామర్స్‌లో కొనుగోలు చేసేవారు కంపెనీ అడ్రస్,ఈ మెయిల్,ఫోన్ నెంబర్లను తప్పక ఉండేలా చూసుకోవాలన్నారు.నేడు ఆన్ లైన్ వ్యాపారం చేస్తున్న ప్రతి ప్రభుఖ కంపెనీ పేరులో డూప్లికేట్ కంపెనీలు ఉన్నాయి,వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.తప్పని సరిగా కొనుగోళ్లకు ముందు తనిఖీ చేసుకోవాలన్నారు.ఒరిజినల్ కంపెనిల్లోనే కొనుగోలు చేసుకోవాలన్నారు.ఆన్ లైన్‌లో కొనుగోలు చేసే వస్తువుల డెలివరిని ఓపెన్ డెలివరి ఆప్షన్ పెట్టుకోవాలన్నారు.దీనివలన బాక్స్ ఓపెన్ చేసి ఆర్డర్ ఇచ్చిన వస్తువు వచ్చిన వస్తువు ఒకటే అనేది సరి చూసుకుని నిర్ధరించుకున్నాకే సంతృప్తి చెందితే డబ్బులు కట్టి వస్తువు తీసుకోవాలి అని వివరించారు.ఈ ఆప్షన్ అమోజాన్,ఫ్లిప్ కార్డ్ ఇతర ప్రముఖ కంపెనీల్లో ఉందన్నారు.టెలికం కంపెనీలు నెల రీ ఛార్జ్ 30 రోజులకు ఉండాలి,కొన్ని ప్లాన్‌లలో మాత్రమే అరకొరగా 30 రోజుల రీచార్జ్ ఇస్తున్నారన్నారు.ఎక్కువ ప్లాన్‌లు 28 రోజులు మాత్రమే ఉంటున్నాయ్యన్నారు.దీన్ని గమనించి రీ ఛార్జ్ చేసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ సిగ్నల్ నెట్ స్పీడ్ చెప్పినంత రాకపోతే ఫిర్యాదు చేయవచ్చున్నారు. రంగు కలిపిన నాసిరకం సోడాలు,అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తున్నారన్నారు.అవి సేవించడం వలన పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారదన్నారు.లోకల్ తయారు స్వీట్స్‌లో నాణ్యత లోపం ఉంటుంద న్నారు.లూజ్ పాకింగ్ వస్తువులు తినడం హానికరం,ఏమన్నా అయితే జవాబు చెప్పేవారు ఉండరదన్నారు.లోకల్ బ్రాండ్ కుర్ కురేలు మార్కెట్‌లో విపరీతంగా విక్రయాలు చేస్తున్నారన్నారు.అవి తింటే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు వస్తాయి,ప్రజలు వినియోగ దారుల రక్షణ చట్టంపై అవగాహన పెంచుకునేందుకు కార్యాలయాన్ని సందర్శించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పామూరు : పట్టణానికి చెందిన రమణ బోయిన లక్ష్మీనరసయ్య కడప జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆదివారం లక్ష్మీ నరసయ్య మృతదేహం పామూరు చేరుకున్నది. లక్ష్మీ నరసయ్య పార్థీవ దేహాన్ని వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ సందర్శించి ఘన నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్. కావిటి సుబ్బయ్య, మాజీ . గుత్తి వెంకటరాజా,ఓగూరు నరసింహారావు ,రమణ బోయిన నరసింహులు .ఓగురు ఏడుకొండలు. వరుకుటి నరసింహారావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

CHANGE OF NAME

I, **KOMMANABOYINA KRISHNA RAO** (Old Name), S/o. **KOMMANABOYANA SUBBAIAH**, Resident of Door No.3-34, Chinna Bazar, Kunkalamarru Village, Karamchedu Mandal, Bapatla District - 523168, Andhra Pradesh. I have changed my name as **KOMMANABOYANA KRISHNAIAH** (New Name) S/o. **KOMMANABOYANA SUBBAIAH**. Hereafter my name is known as **KOMMANABOYANA KRISHNAIAH** (New Name) S/o. **KOMMANABOYANA SUBBAIAH**.

ఆర్థిక ఎదుగుదలే మన బలం

- అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక కన్వీనర్ పట్నం సురేందర్ రెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : పార్టీలకు అతీతంగా రెడ్ల సామాజిక వర్గం ఆర్థికంగా బలోపేతం కావాలని అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక కన్వీనర్ పట్నం సురేందర్ రెడ్డి కోరారు.ఆదివారం పట్టణంలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక సమావేశం జరిగింది.రెడ్డి బిడ్డలందరికీ విద్య ఉద్యోగ ఆర్థిక ప్రగతి ఐకమత్యంతోనే సాధ్యమవుతుందని సురేందర్ రెడ్డి తెలిపారు.అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక గౌరవ సలహాదారులు అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదర సోదరీమణులకు ఉచితంగా రెడ్డి వివాహ పరిచయ వేదిక ద్వారా ఉచిత సేవలు అందిస్తామని తెలిపారు.అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక కో కన్వీనర్ దోరకచర్ల భరత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్లందరూ ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు.రెడ్డి సోదరులు అందరూ పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు.అఖిలభారత రెడ్ల ఐక్యవేదిక మహిళా రాష్ట్ర నాయకురాలు సానం సుహాసిని రెడ్డి మాట్లాడుతూ రెడ్ల ఐక్యమత్యం ముందుగా మన కుటుంబ నేపథ్యం నుంచే ప్రారంభం కావాలని సూచించారు.రెడ్ల కుటుంబాలు ఐకమత్యతతో ఉంటే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చు అని చెప్పారు.వ్యాపారవేత్త దోమ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ వ్యాపార ఉపాధి అవకాశాలలో మన సామాజిక వర్గానికి ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గంపాల వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అధిక శాతం ఓటింగ్‌గా ఉన్న రెడ్డి సామాజిక వర్గం ఐకమత్యతతో ఉంటే బాపట్ల నియోజకవర్గం లో అన్ని రంగాల్లో రెడ్లు ముందంజలో ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాగార్జున రెడ్డి,వ్యాఖ్యాత సమ్మెట శ్రీనివాస్ రెడ్డి తదితురులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్)** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత'లను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	1. శ్రీ రామకృష్ణ పల్లపు (రుణగ్రహీత), 2. శ్రీ వెంకట శాంతి శృంగరపు (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నం:17-345, విద్యానగర్, ఆర్కే రెసిడెన్సీ, ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర, బ్యాంక్ కాలనీ, మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523 301. లోన్ అక్కౌంట్ నం. : **AP/VWD/VJDA/A000000598**	31/07/2024 & **రూ.26,91,986/- (ఇరవై ఆరు లక్షల తొంభై ఒక్కవేల తొమ్మిది వందల ఎనభైఆరు వేల రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : ఐటెమ్‌నం.1 (4074/2006): అన్ని అనుభవ హక్కులతో ప్రకాశం జిల్లా, మార్టూరు ఎస్ఆర్ఓ, మార్టూరు మండలం, మార్టూరు గ్రామం, మార్టూరు గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నం.2392, ఆస్తి డోర్ నం:7-345, దగ్గరి డోర్ నం.6-13, సర్వే నం.608/ఎ, సి, 4, ఎ601/సి,3 లో 216 చదరపు గజాలు లేదా 181.44 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడిన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు కలిగియున్న ఆర్‌సిసి భవనం మరియు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఈ ఆస్తికి వెళ్లేందుకు వదిలిన 10అ॥ల దారి మరియు తేలప్రోలు శ్రీనివాసరావు మరియు దొడ్డా వీర బ్రహ్మానందంకు చెందిన ఆస్తి-34 అ॥లు, దక్షిణం: కె.చిన వెంకటసుబ్బారావుకు చెందిన స్థలం మరియు ఐటెమ్ నం:2-57 అ॥లు, పడమర: తిరువాయిపాటి రాంబాబుకు చెందిన ఇల్లు-34 అ॥లు, ఉత్తరం: 26 లింకుల వెడల్పు రోడ్డు-57.6 అ॥లు. **ఐటెమ్ నం.2 (4075/2006):** అన్ని అనుభవ హక్కులతో ప్రకాశం జిల్లా, మార్టూరు ఎస్ఆర్ఓ, మార్టూరు మండలం, మార్టూరు గ్రామం, మార్టూరు గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నం.2392, ఆస్తి డోర్ నం:7-345, దగ్గరి డోర్ నం.6-13, సర్వే నం.608/ఎ, సి, 4, ఎ601/సి,3 లో ఉన్న 24 చదరపు గజాలు లేదా 20.16 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు కలిగియున్న ఆర్‌సిసి భవనం మరియు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఈ ఆస్తికి వెళ్లేందుకు వదిలిన 10అ॥ల దారి మరియు తేలప్రోలు శ్రీనివాసరావు మరియు దొడ్డా వీర బ్రహ్మానందంకు చెందిన ఆస్తి-3.9 అ॥లు, దక్షిణం: కొమ్మాలపాటి పద్మావతికి చెందిన స్థలం-57 అ॥లు, పడమర: తిరువాయిపాటి రాంబాబుకు చెందిన ఇల్లు-3.9 అ॥లు, ఉత్తరం: ఐటెమ్ నం.1 ఆస్తి-57 అ॥లు. ఐటెమ్ నం.1 మరియు 2 లో ఆర్‌సిసి భవనంతో 240 చదరపు గజాల విస్తీర్ణం.		

ప్రదేశము : ప్రకాశం, తేదీ : 27.10.2024 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

శాస్త్ర విజ్ఞానమే సమాజ అభివృద్ధికి పునాది

జెవీవీ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్

విశాలాంధ్ర-చీమకుర్తి : జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు చీమకుర్తిలోని చీమకుర్తి పబ్లిక్ స్కూల్ నందు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి. జవహర్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానమే సమాజ పురోభివృద్ధికి మూల కారణమని అన్నారు. జిలా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు సమావేశం చీమకుర్తి మండల నాయకులు నల్లూరి వెంక టేశ్వరరావు, చలువాది రమేష్‌ల అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెసిడెన్షియల్ స్కూల్స్ కోఆర్డినేటర్ డి.జయ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని శ్రద్ధగా పరిశీలించి, అర్థం చేసుకొని సమాధానం వెతుక్కోవాల్సి ఉంటుందని అన్నారు. నిరంతర అధ్యయనం విద్యార్థులు కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ చెకుముకి సైన్స్ పరీక్షల నిర్వాహకులు యు.భాస్కర్ పరీక్షల ఫలితాలను ప్రకటించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ,ప్రైవేటు ఉన్నత పాఠశాలల నుండి 60 బృందాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్.పి. హెచ్.ఎస్ చందలూరు (దర్శి మండలం)-ప్రథమ, జడ్.పి. హెచ్.ఎస్ పి.సి పల్లి (పి.సి పల్లి మండలం) -ద్వితీయబీ జడ్.పి. బాలికోన్నత పాఠశాల (గిద్దలూరు) -తృతీయ స్థానాలు సాధించారు. ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల విభాగంలో చీమకుర్తి పబ్లిక్ స్కూల్(చీమకుర్తి) - ప్రథమ,కె.వి.ఎన్.ఎల్ హై స్కూల్ (వెలిగండ్ల మండలం) -ద్వితీయ, ఆక్స్ఫర్డ్ హై స్కూల్, ఉప్పుగుండూరు (ఎన్. జి. పాడు మండలం)-తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఈ సైన్స్ సంబరాల నిర్వహణకు ఆర్థికంగా హార్దికంగా సహకారం అందించిన దాతలు మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం వ్యాప్తికి, మూఢనమ్మకాల నిర్మూలనకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థుల బృందాలకు సర్టిఫికెట్లు,మెడల్స్, బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ చెకుముకి సైన్స్ సంబరాలకు చీమకుర్తి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు కరిచేటి హనుమంతరావు, లయన్స్ డిస్ట్రిక్ట్ అడ్వైజర్ చలువాది బద్రి నారాయణ, నూనె వెంకట సుబ్రహ్మణ్యం, పూనాటి వెంకట్రావు, నూనె సుందరం,యస్. అంజిరెడ్డి, గెలాక్సీ క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి ఏడుకొండలు, కార్యదర్శి బి. ఆంజనేయులు ట్రెజరర్ ఆలపాటి నరసింహారావు, ముత్యాల ప్రసాదు, మారపాకుల రాజా, శిద్దా హనుమంతరావు, మన శశి పాఠశాల, శ్రీ చైతన్య పాఠశాల వారు విద్యార్థులకు బహుమతులు సమకూర్చారు. జె.వి.వి జిల్లా కోశాధికారి బి. తిరుపతయ్య,జె.వి.నాయకులు బి ఆంజనేయులు బొద్దు బ్రహ్మయ్య, పర్వతం వెంకటేశ్వర్లు,శ్రీనివాసరావు, షేక్ శిలార్, జి ఏడుకొండలు, యు. వెంకట్రావు, కే నారాయణ, విశ్వ రూపాచారి, యస్.వి.రంగారెడ్డి, యన్.టి.వెంకటేష్,జి.శ్రీనివాస రెడ్డి, బి.దేవప్రసాద్, షేక్ బషీర్ నస బేగం, ఆర్.యం. ఝాన్సీ పాల్,మెజీషియన్ బి.వి.రామన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలంలోని తాటిచర్ల గ్రామం వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు ముత్తుముల దివ్యేష్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు, భూపాల్ మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గంగా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కొమరోలు : జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారి ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రకాశ రావు, విజయలక్ష్మి, కామేశ్వర రావు. బాల రాజుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ పి కార్తిక్, ఆలయ కమిటీ చైర్మన్ కోసనా గురు బ్రహ్మాలు ఆలయంలో భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.

పోలేపల్లె వారి వివాహ వేడుకల్లో కృష్ణకిషోర్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని శ్రీ కుసుమ హరనాధ కల్యాణ మండపంలో పట్టణానికి చెందిన పోలేపల్లె సోమయ్య కుమార్తె లాస్య లహరి మరియు రేవంత్‌లకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓణీల ఫంక్షన్ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పూరిమెట్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నిడిగంటి నారాయణ, కమలమ్మ దంపతుల కుమార్తె చిరంజీవి నిహారిక ఓణీల బహుకరణ వేడుకలకు దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరయ్యారు. అనంతరం వారిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కోడిగం మస్తాన్, చింతలపల్లి వెంకటస్వామి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి బాటను కాపాడండి

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని విరాట్‌నగర్ దగ్గర ఆక్రమణలకు గురవుతున్న శ్రీ కాళహస్తి బాట ను కాపాడాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ కార్యదర్శి జీవి అరవింద రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ బాట తన పేరు మీద ఉందని విరాట్ నగర్ వాసులకు నడిచే హక్కు కూడా లేదని ఒక వ్యక్తి హద్దురాలను ఏర్పాటు చేస్తున్నాడని కార్యదర్శికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్రీకాళహస్తి బాటను ఆక్రమణదారుల నుండి కాపాడాలని విశ్వబ్రాహ్మణుల సేవా సంఘం అధ్యక్షులు నోసం నాగేంద్ర చారి కోరుచున్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తం

ఎస్సై జి.కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియాని వ్యక్తులు తమ చరవాణికి పంపించే లింక్ లు ఓపెన్ చేయవద్దని పీసీపల్లి ఎస్ఐ జి కోటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని గుంటుపల్లి,శంకరాపురం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు అధికారుల మని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని కెవైసీ అప్డేట్ చేయాలని విదేశాలలో మీ పిల్లలు ఉంటే వారి పేరు చెప్పి అక్కడ నేరం చేశారని చెప్పి మోసపు కాల్ చేస్తారు. మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు. యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మూఢనమ్మకాలపై మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు కుటుంబ కలహాలు పేకాట ఆడుటవలన కుటుంబంలో జరుగుతున్న పరిణామాలను వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంకు చెందిన షేక్ రహమత్ జాని కుమార్తె షేక్ ఆఫ్రీన్, షేక్ సీహెచ్ నాగూర్ మీరా (లేట్) కుమారుడు కరీముల్లా వివాహ వేడుక ఆదివారం సిఎస్ పురంలోని ఆర్ యంయన్ కళ్యాణమండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకలో కదిరి బాబురావు విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీసత్యం, కొవిలంపాడు ఉప సర్పంచ్ తికనం బాబురావు, ప్రసాద్, కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాలల డిన్స్ డాక్టర్ పి రఘుపతి, డాక్టర్ పి వీరన్న గౌడ్, షేక్ ఖాజా పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : యూటీఎఫ్ సరోత్సవ వేడుకలు ఆదివారం పొదిలి పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాల ఆవరణలో కొనకనమిట్ల మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .1974 సంవత్సరం 10 వ తేదీ నుంచి ఇప్పటివరకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సభలు నిర్వహించుకున్నారు. ఈ సభకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎస్కే అబ్దుల్ హై కొనకనమిట్ల మండల శాఖ అధ్యక్షులు నాసర్ మహమ్మద్ లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఓ వీరారెడ్డి మాట్లాడుతూ గ్రూప్ స్కేలు అప్రెంటిస్ విధానం రద్దుకు యుటిఎఫ్ ఎంతో కృషి చేసిందని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఎస్.కె దేంగే షరీఫ్, ఎంఈఓ 2 బాగెం నరసింహారావు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు ,నాయకులు బూదాల బుజ్జిబాబు, పి శ్రీనివాసులు రెడ్డి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఏ బాదుర్ల, మదర్ వలి ఈ శ్రీనివాసులరెడ్డి, బొజ్జ కృపారావు, తాళ్లూరు నరసింహారావు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావానికి తరలి రావాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : హిందూ చైతన్య వేదిక జిల్లా సమావేశము పేరాలలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 5.1.2025న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభకు లక్షలాదిగా హిందువులు తరలిరావాలని పిలుపునిచ్చారు.దేవాలయాలను ఎండోమెంట్ బోర్డు నుంచి తొలగించి స్వయం ప్రతిపత్తి కలిగించాలన్నారు.హిందూ దేవాలయాలలో ఉన్న అన్య మతస్థులను ఉద్యోగం నుంచి తొలగించాలని,దేవాలయాల సమీప ప్రాంతాలలోని వ్యాపారాలు హిందువులకే కేటాయించాలన్నారు.దేవాలయాలలో ధూప దీప నైవేద్యములకు,పూజారులకు రూ. 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బండారు జ్వాలా నరసింహం,అంబటి మారుతీ రామ్, వి.శ్రీనివాస్,కారంపూడి రమాదేవి,పీఎం శ్రీనివాసు, బాలాజీ,తులసి,గీతలు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీజెండా వేడుకలు

విశాలాంధ్ర-కొల్లూరు : గ్యార్మీ పండుగ పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరులో అత్యంత ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి స్థానిక జెండా చెట్టువద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం గ్రామంలో విద్యుత్తు దీపాల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దిన జెండాను గ్రామంలో ఊరేగింపుగా తరలించారు. జెండా పండుగను పునస్కరించుకొని ఆదివారం జెండా చెట్టు వద్ద అన్నదానం నిర్వహించారు. పండుగ వేడుకల్లో మతసామరస్యానికి ప్రతీకగా హిందువులు సైతం అధికం సంఖ్యలో పాల్గొని ముస్లింలతోపాటు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కొల్లూరు మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్ ప్రసాద్ పాల్గొని ప్రార్ధనలు నిర్వహించారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర - బల్లికురవ : దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు.ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన 25 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.కొప్పరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుతున్న నాగసాయి చరణ్‌తేజ,కోటేశ్వరరావు,మస్తాన్లు ప్రథమ స్థానం సాధించారు.వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,ఉపాధ్యాయ సిబ్బంది,గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.వైజాగ్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో బాపట్ల జిల్లా తరపున పాల్గొనున్నట్లు తెలిపారు.

న్యాయస్థానం ఎదుట వరాహాలు వీర విహారం

నియంత్రించాలని న్యాయవాదులు మున్సిపల్ అధికారులకు వినతి

విశాలాంధ్ర - రేపల్లె : వర్షా కాలంలో అంటువ్యాధులు వ్యాప్తి చెందుతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్న తరుణంలో మునిసిపల్ అధికారులు పందులను నియంత్రించేందుకు మైకులు ద్వారా,ప్రసార మాధ్యమాల ద్వారా, పత్రికల ద్వారా మున్సిపల్ అధికారులు వరాహాల యజమానులకు నోటీసులు అందజేసినప్పటికీ సంబంధిత పందులు యజమానులు వారిలో మార్పు రాకపోవడం స్పందించకపోవడం శోచనీయమని రేపల్లె న్యాయవాదులు,న్యాయవాద గుమ్మస్తాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత కొద్దిరోజులుగా పట్టణంలో కురిసినభారీ వర్షాల కారణంగా కోర్టు ఆవరణలో ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో చెత్తాచెదారం వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి ఉండటంతో పందులు కోర్టు ఆవరణలో ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో స్వైర విహారం చేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయి.పందుల యజమానులు వీటిని ఇంటి వద్ద జాగ్రత్త చేసుకోకుండా ఇష్టారాజ్యంగా పందులను రోడ్లపైకి వదిలి వేయడంతో అవి ప్రభుత్వ కార్యాలయాలు ప్రాంగణంలోనూ కోర్టు ప్రాంగణంలోనూ రోడ్ల పైన వీధులలో సంచరిస్తూ ఉన్నాయి.వీటిని అదుపు చేయాలని పలుమార్లు స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆయా వార్డుల ప్రజలు,మున్సిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ సరైన స్పందన లేదని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న విధంగానే వరాహాలు,కుక్కలు న్యాయస్థానాల ముందు సంచరించకుండా చర్యలు చేపట్టాలని న్యాయవాదులు కోరుతున్నారు.

కార్యకర్తలే టీడీపీ కుటుంబ సభ్యులు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలే కుటుంబ సభ్యులని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఆశయంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదుతో బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. టీడీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్తకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.సభ్యత నమోదుతో కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక అతిపెద్ద రాజకీయ పార్టీ టీడీపీ అని చెప్పారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు,సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు గోగినేని పట్టాభిరామారావు,వెనిగళ్ళ శివ సుబ్రమణ్యం,కార్యాలయ వ్యక్తిగత సహాయకులు వై.ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో సుమారు 100 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట కమిటీ,గిరిజన ఐక్యవేదిక ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ ఊసవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత నెలలో భట్టిప్రోలు, కొల్లూరు మండలంలోని గ్రామాలు వరద ముంపుకు గురవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు.వరద బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ, అధికార యంత్రాంగం అప్రమత్తమై ఎప్పటికప్పుడు సేవ, సహాయ కార్యక్రమాలు చేసి వారిని ఆదుకుందన్నారు.తమ కమిటీ తరపున కూడా వరద బాధితులకు ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో తమ వంతుగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ చంద్రబాబు,రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు చందోలు నాగలక్ష్మి కుమారి, కమిటీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నాగమ్మ,కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, కమిటీ రేపల్లె మండల కోశాధికారి సోనాలి, ఏంటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరకొండ రాము,కమిటీ జనరల్ సెక్రెటరీ శీలం సాంబయ్య,రాష్ట్ర ఉప కోశాధికారి సజ్జా గోపి, బసవ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

31న సాయిబాబా సంస్మరణ సభ

విశాలాంధ్ర - మార్టూరు : కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఆదివాసీల హక్కులకై పోరాటం చేసిన ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయాలని పలువురు వక్తులు అన్నారు.ఈ సందర్భంగా మార్టూరులో కరపత్రం ఆవిష్కరించారు. తన జీవిత కాలంలో మానవ హక్కుల కోసం ఆదివాసి హక్కుల కోసం కార్మిక వర్గ చైతన్యం,విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. అదేవిధంగా రాజ్యం హింసలో భాగంగా రాజ్యం ఇరికించిన అక్రమ కేసులో బందీ అయి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష అనుభవించి చివరికి నిర్దోషిగా సుప్రీంకోర్టుచే నిర్ధారించబడి ఏడు నెలల క్రితం విడుదల కాబడి అటు తరువాత చనిపోయిన జి.ఎన్ సాయిబాబా ఆశయాలు పోరాటం స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరమన్నారు.ఈనెల 31వ తారీఖున విజయవాడ గాంధీ నగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సంస్మరణ సభ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఏర్పాటు చేయడమైనదన్నారు.వక్తలుగా మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్ర ఈశ్వర్,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్,పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్,ఈక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్,విరసం నాయకులు పాణి తదితరులు ప్రసంగిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర కార్యదర్శి కే.వెంకటేష్,రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు,పిడిఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు రామకోరి విజయకుమార్,ప్రజా కళా మండలి గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు బొల్లాపల్లి బెన్నిబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సనాఉల్లా,షేక్ మౌలాలి,శేషు,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : విద్యార్థులు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల చురుకుగా ఉండి చదువుపై ఏకాగ్రత చూపిస్తారని ఎస్ టు నీడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోట సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమమైన యువతను తర్ఫీదు చెయ్యటంలో సరిఅయిన విద్యతో పాటు ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు వాటి ప్రాముఖ్యతను తెలియచెయ్యాలనే ఉద్దేశ్యముతో,పిల్లలను చిరు తిండ్ల వైపు నుంచి మళ్లించి బలమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను అలవాటు చేసుకోవాలన్నారు.నెలవారీ మార్కులతో పాటు,విద్యార్థుల ప్రాథమిక ఆరోగ్య క్రమము తెలుసుకునే విధముగా విద్యార్థుల ఎత్తు,బరువులను వారి తల్లి తండ్రులకు తెలియ పరుచుటద్వారా ఆరోగ్య పరిస్థితిని తెలియ చెయ్యటం జరుగుతుందని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగి నాని,ఉల్లి శ్రీనివాస్, మరుప్రోలువారిపాలెం స్కూల్ అసిస్టెంట్ యేనేమోలు,శ్రీనివాస్,ఖాజి పాలెం స్కూల్ అసిస్టెంట్ ఎత్రా ధనలక్ష్మి,ఆశ వర్కర్స్,స్థానిక నాయకులు శివ గంగు,విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సజావుగా ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న పీజీ, యూజీ పరీక్షలు ఆదివారం సజావుగా ప్రారంభమైనట్లు దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర మంతటా 114 పరీక్ష కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని చెప్పారు.